RNI NO. APTELL/ 2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

నిజామాబాద్ సంపుటి : 20 సంచిక : 284 బుధవారం 02 సెప్టెంబర్ 2026 పబ్లిషర్ : కొక్కు రవికుమార్ krk7018@gmail.com పేజీలు :4 రూ॥1/-

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్

2లో

## తెలంగాణలో మరో 3 రోజులు భారీ వర్షాలు

-తెలంగాణలో మూడు రోజులు వర్షాలు
-పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్
-హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక

2లో

# బంగారం కొనకండి

## విదేశీ ప్రయాణాలకు బ్రేక్ వేయండి..



ప్రధాని మోదీ సంచలన పిలుపు

### విదేశీ ప్రయాణాలకు బ్రేక్ వేయండి
### బంగారం కొనుగోళ్లు తగ్గించుకోండి మోదీ
### స్వదేశీకి ప్రాధాన్యమివ్వాలని పిలుపు

షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు కోసం బిష్కెక్ (కిర్గిజిస్తాన్) పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోదీ(ఛీఖతీవఅనతీఖ వీశీఇఱ), దేశ ప్రజలకు 'స్వదేశీ' ప్రాముఖ్యతను వివరిస్తూ కీలక పిలుపునిచ్చారు. భారత్ 7.8 శాతం ఆర్థిక వృద్ధి రేటును నమోదు చేసుకోవడంపై సంతోషం వ్యక్తం చేసిన ప్రధాని, స్వయంసమృద్ధిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సరదా కోసమే చేసే విదేశీ విహారయాత్రలను పక్కన పెట్టాలని, అత్యవసరం అయితే తప్ప విదేశాల్లో పెళ్లిళ్లు చేసుకోవడం మరియు అనవసరంగా బంగారం కొనుగోలు చేయడం వంటివి తగ్గించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, సరఫరా వ్యవస్థలకు అంతరాయాలు కలుగుతున్నప్పటికీ భారత్ వేగంగా పురోగమిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ "దేశంలో కొందరు నిరాశలో కూరుకుపోయి 'జూఠ్ కీ గూంజ్' (అబద్ధాల హోరు) ప్రచారం చేస్తున్నారు" అని మండిపడ్డారు.

2లో

## 347 కోట్ల మంది మహిళలు.. ఆర్టీసీలో ఫ్రీ ప్రయాణం!

### రూ. 12,167 కోట్ల మేర ఆ కుటుంబాలకు ఆదా..!



ఉచిత బస్సుపై ప్రతిపక్షాలు నోరు పారేసుకుంటే అది వారికే చేటు తెచ్చేలా ఉంది. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితులు అలా ఉన్నాయి మరి. రేవంత్ సర్కార్ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలవుతున్న పాత, కొత్త సంక్షేమ పథకాలలో ప్రజల మన్ననలు పొందిన జాబితాలో నెంబర్ వన్ ప్లేస్‌లో నిలుస్తున్నది ఫ్రీ బస్సు పథకం. ఇది పేద, మధ్య తరగతి బడ్జెట్‌కు ఆసరాగా నిలుస్తున్నది. బస్సులు తక్కువున్నాయి.. మనకు మనకే పంచాది పెడుతున్నరు..ఇలా ఏదో ఒక కారణం, సాకులు చెబుతూ దీన్ని కేవలం రాజకీయ విమర్శ కోసం వాడుకుందామని అనుకున్నా.. అది వారికే డేంజర్. మొన్నటి దాకా కేటీఆర్ దీనిపై కామెంట్ చేశాడు. తాజాగా కవిత కూడా నిజామాబాద్ సభలో ఫ్రీబస్సు పథకం పెట్టి పంచాది పెట్టింది సర్కార్ అని విమర్శించే ప్రయత్నం చేశారు.

2లో

## కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై స్టే ఎత్తేసిన తెలంగాణ హైకోర్టు




హైదరాబాద్:సెప్టెంబర్1: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఈ రెండు పథకాలపై సింగిల్ బెంచ్ ఇచ్చినస్టేను సీజే ధర్మాసనం ఎత్తివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలుపై హైకోర్టు సింగిల్ ధర్మాసనం విధించిన స్టేను సవాల్ చేస్తూ రాష్ట్ర సర్కార్. డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేయగా. ఈరోజు విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలపై సింగిల్ బెంచ్ స్టే విధించడం వల్ల పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు మేలు జరుగుతోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పథకాల చట్టబద్ధతను సవాల్ చేస్తూ సింగిల్ బెంచ్‌లో వేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని తెలిపారు. పథకం అమలుపై ఉన్న స్టేను ఎత్తివేయాలని కోరారు. అడ్వకేట్ జనరల్ వాదనలతో ఏకీభవించిన సీజే ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం.

### కడియం కావ్య కీలక వ్యాఖ్యలు..

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంది. రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సంక్షేమ పథకాలపై ఎంపీ కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు.**



తెలంగాణ రాజకీయాల్లో కాంగ్రెస్‌దే మళ్లీ అధికారం.. దేశంలో రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు, అవాస్తవ ప్రచారాలు చేసినా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం తగ్గలేదని, రానున్న రోజుల్లో అది మరింత బలపడుతుందని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండలోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గత 32 నెలల్లో రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని కావ్య తెలిపారు. పంట రుణమాఫీ ద్వారా రూ.2 లక్షల వరకు రుణాలను మాఫీ చేసి 25 లక్షల రైతు కుటుంబాలకు ఊరట కల్పించామని చెప్పారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు విడుదల చేశామని, ఇటీవల కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు.

2లో

## సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు.

### విద్యార్థులపై కేసులన్నీ కొట్టివేత.. సెప్టెంబర్ 5 ఢిల్లీ మార్చ్ రద్దు

2లో



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన 'కాక్రోచ్ జనతా పార్టీ' నిరసనల్లో పాల్గొని ఎఫ్ఐఆర్‌లు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. జూలై 20 నుంచి 25 మధ్య నిరసనకారులపై నమోదైన కేసులన్నింటినీ కొట్టివేస్తూ సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని విద్యార్థులపై పెట్టిన కేసులు ఈ ఉత్తర్వుతో రద్దవుతాయని స్పష్టం చేసింది. అయితే ఇదివరకు నేరచరిత్ర ఉన్నవారిపై నమోదైన కేసులకు మాత్రం ఈ మినహాయింపు వర్తించదని పేర్కొంది.

## హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:సెప్టెంబర్ 1: హైదరాబాద్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్ర యువతకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్(శ) వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి పోస్టు పెట్టారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులు, ప్రోగ్రామ్‌లకు ఆసక్తి చూపిస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను యూనివర్సిటీ ఆఫ్ లండన్, నార్త్ఈస్టర్న్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనుందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హార్వర్డ్ యూనివర్సిటీ కూడా తెలంగాణలో కోర్సులను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని చెప్పుకొచ్చారు. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, ఇంపీరియల్ కాలేజ్‌తో చర్చలు సానుకూలంగా జరిగాయని వివరించారు. హాదీూ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌తోనూ సానుకూల ఫలితాలు వచ్చాయని తెలిపారు.

MIT, అమెరికాలోని ఇతర ప్రముఖ విశ్వవిద్యాలయాలతోనూ చర్చలు ఫలప్రదమయ్యాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంయుక్త పరిశోధనలు, సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఓ ప్రణాళిక రచిస్తున్నామని అన్నారు. ప్రొఫెషనల్స్ కోసం ప్రత్యేక కోర్సులు, సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచ విద్యా శక్తికేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలి: పొన్నం ప్రభాకర్



హైదరాబాద్: సెప్టెంబర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి గా సన్నాహక సమావేశం జరిగిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉన్నతాది, కారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని.. ఉత్సవాల ప్రశాంతం గా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూ హిక ఉత్సవాలు జరిగేలాఅన్ని ఏర్పాట్లు చేస్తు న్నామన్నారు. గణేశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్,భద్రత,సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు .మట్టి వినాయకులను వాడి.పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
2 -09-2026

## సంపాదకీయం

# కార్మికుల రక్షణ తొలగించిన 'సుప్రీం'

సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన 1978 నాటి చారిత్రాత్మక 'బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి) వర్సెస్ ఎ. రాజప్ప' తీర్పుపై పున:పరిశీలన వ్యాజ్యాన్ని విచారించిన సుప్రీంకోర్టు 2026 ఆగస్టు 20న తీర్పు వెలువరించింది. పారిశ్రామిక వివాదాల చట్టం-1947 లోని సెక్షన్ 2(జె) ప్రకారం దేన్ని 'పరిశ్రమ' కింద నిర్వచించవచ్చు అనేది ప్రత్యేకించి నిర్ణయించింది. స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ వర్సెస్ జైబీర్ సింగ్ (2005) 5 ఎస్.సి.సి 1 కేసును విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పును పునః పరిశీలించమని ఏడుగురు సభ్యుల ధర్మాసనానికి నివేదించింది. ఏడుగురు సభ్యుల ధర్మాసనం ఈ అంశాన్ని తొమ్మిది మంది సభ్యుల విస్తృత ధర్మాసనానికి నివేదించింది. అందుకోసం నిర్ణయం తీసుకోవడానికి ముందు అది నాలుగు ప్రశ్నలు రూపొందించింది. 1982 నాటి సవరణపై, పారిశ్రామిక సంబంధాల స్మృతి (ఐ.ఆర్.సి)-2020పై పడే ప్రభావమేమిటి? సంక్షేమ కార్యకలాపాలను 'పారిశ్రామిక కార్యకలాపాలు'గా పరిగణించవచ్చా? సెక్షన్ 2(జె) ప్రకారం సార్వభౌమ కార్యకలాపాల పరిధి ఏమిటి? అన్న అంశాలను విచారించింది. ఈ ప్రశ్నలు రూపొందించే సమయానికే 2025 నవంబర్ 21 నుండి ఐ.ఆర్.సి 2020 అమలవడం, 1947 చట్టం రద్దు కావడం జరిగిపోయింది. అయినప్పటికీ తొమ్మిది మంది సభ్యుల ధర్మాసనం ఈ కేసు విచారించాలనే భావించింది. తొమ్మిది మంది ధర్మాసనంలో జస్టిస్ డి.దత్తా, జస్టిస్ యు. భుయాన్ ఈ నివేదనకు బదులు ఇవ్వాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. జస్టిస్ నాగరత్న ఈ ప్రక్రియ అనవసరమైనదని, కేవలం అకడమిక్ స్వభావం కలిగినదని భావించారు. జస్టిస్ పి.ఎస్. నరసింహ అయితే 'ఈ నివేదన మన ముందుకు వచ్చే నాటికి 'పరిశ్రమ' నిర్వచనానికి సాధికార భాష్యం చెప్పాల్సిన అవసరం ఉంది, ప్రస్తుతం ఆ చట్టమే రద్దయినందున ఇంక ఆ అవసరం తీరిపోయినట్లే' అని స్పష్టం చేశారు. ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయం కూడా ఈ నలుగురు న్యాయమూర్తుల అభిప్రాయాలను బలపరిచినట్లే ఉన్నది. 2026 ఫిబ్రవరి 16న పారిశ్రామిక వివాదాల చట్టం సెక్షన్ 2 (జె) మాత్రమే సుప్రీంకోర్టు ముందుకు వచ్చింది. ఐ.ఆర్.సి 2020 లోని సెక్షన్ 2 (పి) మీద భాష్యం చెప్పడం కోర్టు పరిధిలో లేదు. కానీ ఐ.ఆర్.సి 2020 అనేది స్వతంత్ర శాసన చట్టం కాబట్టి దానిని ఆ చట్టం పాఠం, పథకం, లక్ష్యం పరిధిలో వ్యాఖ్యానించాల్సి వుంటుందని సిజెఐ నలుగురు న్యాయమూర్తుల తరపున రాసిన తీర్పులో పేర్కొన్నారు. కొత్త కొలబద్దలు నిర్ణయించకుండా మరోవైపు గత తీర్పులోని మూడు పరీక్షలు ప్రాతిపదికగా తీసుకోరాదని ధర్మాసనం ఆదేశించిందన్నమాట. భవిష్యత్తులో కూడా వాటిని ఏ విధంగానూ ప్రామాణికంగా ఉదహరించరాదని శాసనం చేశారన్నమాట.

ఈ అంశం మీద జస్టిస్ నాగరత్న అభిప్రాయాలు కీలకమైనవి. బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పును బలపరుస్తూ ఐ.ఆర్.సి లోని 'పరిశ్రమ' నిర్వచనం పాఠంతో నిబంధనలతో సరిపోల్చి చూడాలి. ఐ.ఆర్.సి చట్టంలోని సెక్షన్ 2(పి) అస్పష్టమైనది కాదు. ఆ నిబంధన కింద వచ్చిన కేసును నిర్ణయించాలంటే రెండు చట్టాలలోని సంబంధిత పాఠాన్ని సరిపోల్చడం ద్వారా మాత్రమే అర్థవంతమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ఐ.ఆర్.సి లో పేర్కొన్న 'పరిశ్రమ' నిర్వచనాన్ని వ్యాఖ్యానించాలంటే బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పులోనూ ఆ తర్వాత న్యాయపరంగా లభించిన అవగాహనను పరిశీలించాలి అర్థం చేసుకోవాలి. ఇక్కడ విషయం ఇంకా లోతైంది.

బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పులోని కీలకాంశాల పట్ల ఆందోళన ఎందుకు? గత తీర్పు సరైందో కాదో పునః సమీక్షించాలనడంలోనే అసలు ఆందోళన దాగి ఉన్నది. 'బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పు కార్మికుల పక్షపాత వైఖరితో ఉందే తప్ప పరిశ్రమాధిపతి/యజమాని ప్రయోజనాలను ఏ మాత్రం పట్టించుకోలేదు' గనక పున:పరిశీలన జరపాలని బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పుపై జైబీర్ సింగ్ 2005లో వేసిన కేసు వచ్చింది. ఇప్పుడు సుప్రీం ప్రధాన న్యాయమూర్తి తీర్పులో ఇదే వాదన ప్రతిధ్వనించింది. జస్టిస్ నరసింహ తీర్పులో కూడా 'ఐ.ఆర్.సి 2020లో పేర్కొన్న 'పరిశ్రమ' నిర్వచనం బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పు లోని నిష్పత్తి బంధం నుండి స్వేచ్ఛ పొందాలి' అని స్పష్టీకరించారు. పెట్టుబడికి, శ్రామిక శక్తికి మధ్యన సమతుల్యత లేదనేది నిర్వివాదాంశం. ఈ రెండింటి బేరసారాల శక్తి మధ్యన అసమతుల్యత స్పష్టం. ఒక కార్మికుడు చర్చలలో పాల్గొన్నాడంటే, భారత రాజ్యాంగం లోని 42వ అధికరణం పేర్కొన్నట్లు అతనికి న్యాయమైన, మానవీయమైన పని పరిస్థితులు కల్పించాల్సిన బాధ్యత రాజ్యం మీద ఉంటుందని, తద్వారా అతను చర్చలలో సమాన స్థాయిలో పాల్గొంటున్నట్లు గుర్తించాలని జస్టిస్ బాగ్చి గుర్తు చేసిన సంగతి గమనంలో ఉండాలి. రాజ్యాంగంలోని 23వ అధికరణం మానవ అక్రమ రవాణా, నిర్బంధ బానిస చాకిరీలను నిషేధిస్తుంది. ఇటువంటి రక్షణలు కల్పించాల్సిన పరిస్థితులు ఇవాళ రూపం మార్చుకున్నాయి. పెట్టుబడికి, కార్మికులకు మధ్య తీవ్ర అసమానతల దృష్ట్యా కార్మిక చట్టాలు కనీస రక్షణలు కల్పిస్తున్నాయి. అంతే తప్ప ఇవేవీ కార్మిక అనుకూల చట్టాలు కావు. న్యాయం పూర్తిగా శక్తివంతమైన పెట్టుబడి వైపు మొగ్గకుండా ఉండడానికి చేసిన ఏర్పాట్లు. వీటినే కార్మిక పక్షపాత చట్టాలుగా భావించడం కార్మికులకు ఉన్న అరకొర రక్షణకు కూడా ఎసరు పెట్టేయడమే. వ్యాపారం కోసం ఇష్టానుసారం కార్మికులను తొలగించడం మామూలు విషయమే గానీ దానికి ఒక సంజాయిషీ ఇవ్వాలంటే భారంగా కనిపిస్తుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ " రాజ్య నియంత్రణ నుండి స్వేచ్ఛ కల్పించడం అంటే ప్రైవేటు యాజమానుల నియంతృత్వానికి చోటివ్వడమే " అని ఏనాడో హెచ్చరించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం రాజ్యాంగ మౌలిక స్వరూపంలో భాగమని కేశవానంద భారతి (1973) కేసులో 13 మంది సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం తీర్పు చెప్పింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ (సులభతర వ్యాపారం) దీన్నింకా పెంచింది. కనుక రాజ్యాంగంలోని నాల్గవ చాప్టర్ లో పేర్కొన్న సామాజిక న్యాయ దృక్పథం మరింత రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని తెలియచెబుతుందే తప్ప వున్నవి తీసేయడం కాదు. బి.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి తీర్పులో పేర్కొన్న 'పరిశ్రమ' నిర్వచనం పారిశ్రామిక వివాదాల చట్టం పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికుడికి రక్షణ కల్పిస్తుంది. అలాంటి రక్షణ నుండి కార్మిక వర్గాన్ని దూరం చెయ్యడమే తాజా తీర్పు లక్ష్యంగా కనిపిస్తుంది. పారిశ్రామిక వివాదాల చట్టాన్ని రద్దు చేసిన నేపథ్యంలో కొత్తగా అమలులోకి వచ్చిన ఐ.ఆర్.సి రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయానికి బేషరతుగా పూచీ పడాలి. కానీ పారిశ్రామిక వివాదాల చట్టాన్ని రద్దు చేసి ఐ.ఆర్.సి సహా కొత్తగా ప్రవేశ పెట్టిన మూడు లేబర్ కోడ్‌లు కార్మికులను సామాజిక న్యాయానికి దూరం చేసేవే.

# తెలంగాణలో మరో 3 రోజులు భారీ వర్షాలు

## -తెలంగాణలో మూడు రోజులు వర్షాలు
## -పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్
## -హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరిక

హైదరాబాద్:సెప్టెంబర్ 1: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు వాతావరణం మారనుందని, పలు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ మార్పులు, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తరించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో వీచే ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని అధికారులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.వర్ష తీవ్రత దృష్ట్యా ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, వరంగల్,



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ దాని పరిసర ప్రాంతాల్లో కూడా ఆకాశం మేఘావృతమై ఉంటుందని, సాయంత్రం లేదా రాత్రి వేళల్లో మోస్తరు నుండి చినుకులు పడే అవకాశం ఉందని తెలిపింది. భారీ వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, చెట్ల కింద నిలబడకూడదని వాతావరణ శాఖ ప్రజలకు సూచించింది.

# బంగారం కొనకండి విదేశీ ప్రయాణాలకు బ్రేక్ వేయండి..

ఈ రకమైన అసత్య ప్రచారాలను, సవాళ్లను ఛేదించుకుంటూనే దేశం 7.8% వృద్ధి సాధించిందని ఆయన ఉద్ఘాటించారు. ప్రపంచవ్యాప్తంగా రష్యా-ఉక్రెయిన్, పశ్చిమాసియా యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలు, సరఫరా వ్యవస్థలకు అంతరాయాలు కలుగుతున్నప్పటికీ భారత్ వేగంగా పురోగమిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపడుతున్న 'ఛత్రోన్ కీ గూంజ్' కార్యక్రమాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ "దేశంలో కొందరు నిరాశలో కూరుకుపోయి 'జూఠ్ కీ గూంజ్' (అబద్ధాల హోరు) ప్రచారం చేస్తున్నారు" అని మండిపడ్డారు. ఈ రకమైన అసత్య ప్రచారాలను, సవాళ్లను ఛేదించుకుంటూనే దేశం 7.8% వృద్ధి సాధించిందని ఆయన ఉద్ఘాటించారు. ఇదిలా ఉండగా, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌లతో కలిసి ప్రధాని మోదీ బిష్కెక్‌లోని ఎస్‌సీఓ (రాజూ) సదస్సులో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ వేదికపై భారత్ తన పాత్రను సమర్థవంతంగా పోషిస్తూనే, అంతర్గతంగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసుకునేందుకు పౌరులంతా స్వదేశీ వస్తువులనే ఆదరించాలని మోదీ పునరుద్ఘాటించారు.

# సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు.

దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన 'కాక్రోచ్ జనతా పార్టీ' నిరసనల్లో పాల్గొని ఎఫ్ఐఆర్‌లు ఎదుర్కొంటున్న విద్యార్థులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. జూలై 20 నుంచి 25 మధ్య నిరసనకారులపై నమోదైన కేసులన్నింటినీ కొట్టివేస్తూ సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని విద్యార్థులపై పెట్టిన కేసులు ఈ ఉత్తర్వుతో రద్దవుతాయని స్పష్టం చేసింది. అయితే ఇదివరకు నేరచరిత్ర ఉన్నవారిపై నమోదైన కేసులకు మాత్రం ఈ మినహాయింపు వర్తించదని పేర్కొంది.

కేంద్రం సైతం హామీ..

సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం సైతం ఏకీభవించింది. విద్యార్థులపై నమోదైన కేసులను వెనక్కి తీసుకుంటామని హామీ ఇచ్చింది. భవిష్యత్తులో ఈ నిరసనలకు సంబంధించి కొత్తగా ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని కోర్టుకు తెలియజేసింది. కాగా జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనల్లో తీవ్రమైన నేరచరిత్ర కలిగిన 2,873 మందిపై నమోదైన ఎఫ్ఐఆర్ పై విచారణ కొనసాగించేందుకు మాత్రం ఢిల్లీ పోలీసులకు న్యాయస్థానం అనుమతినిచ్చింది. ఇదిలా ఉంటే ఢిల్లీతో పాటు బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేసులను ఉపసంహరించుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.

చర్చలతో పరిష్కారం

విచారణ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. ఇరువర్గాలు (కేంద్రం, నిరసనకారులు) నమ్మకంతో ఒకరితో ఒకరు మాట్లాడుకుంటే ఎలాంటి సమస్యలైనా పరిష్కారమవుతాయని అభిప్రాయపడింది. దీనిపై సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. 'మేం శత్రువులం కాము. ఇరువైపులా ఎంతో సానుకూల దృక్పథంతో ఈ సమస్యను పరిష్కరించుకున్నాం' అని తెలిపారు. విద్యార్థి ప్రతినిధులకు జూలై 25న కేంద్రం హామీ ఇచ్చినట్లుగా కేసుల ఉపసంహరణ నిర్ణయం తీసుకున్నట్లు మెహతా స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 5 నిరసనలు రద్దు

కేంద్ర ప్రభుత్వ సానుకూల వైఖరి, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తమ ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేస్తున్నట్లు సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ ప్రకటించారు. అంతకుముందు విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం, చనిపోయిన అభ్యర్థుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వడంలో కేంద్రం ఆలస్యం చేస్తోందని ఆరోపిస్తూ సెప్టెంబర్ 5న ఢిల్లీలో భారీ మార్చ్ నిర్వహించాలని సీజేపీ పిలుపునిచ్చింది. అయితే సుప్రీంకోర్టు చొరవతో తమ కోరిక నెరవేరడంతో సెప్టెంబర్ 5 నిరసన మార్చ్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు న్యాయస్థానానికి తెలిపారు.

పరిహారానికి 3 నెలల సమయం

మరోవైపు నీట్ పరీక్ష రద్దు కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు పరిహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని సొలిసిటర్ జనరల్ తెలిపారు. అయితే పరిహారానికి సంబంధించిన పూర్తి విధివిధానాల రూపకల్పన చేయడానికి మూడు నెలల సమయం కావాలని కోరారు. ఇందుకు ధర్మాసనం అంగీకరిస్తూ 3 నెలల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

# 347 కోట్ల మంది మహిళలు.. ఆర్టీసీలో ఫ్రీ ప్రయాణం!
# రూ. 12,167 కోట్ల మేర ఆ కుటుంబాలకు ఆదా..!

ఇంకే పథకంపైన మాట్లాడినా ఓకే.. కానీ అన్నింటితో పాటు దీన్ని కలగలిపి తిట్టిపెడతామంటే మాత్రం దానికి పెద్దగా స్పందన రాదు.. పట్టంచుకోరు. పైగా పదే పదే ఈ బస్సు పథకాన్ని విమర్శించే పని పెట్టుకుంటే వారి పనే ఖతమవుతుంది. అంతలా పెనవేసుకు పోయిందీ పథకం. ఇప్పుడిదంతా డిస్కషన్ ఎందుకంటే.. ఇవాళ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లో మహా లక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని చెప్పుకున్న మంత్రి.. ఇప్పటి వరకు 347.36 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వివరించారు. రూ. 12,167 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నారని వివరించారు. దీన్ని ఆదా అనేకంటే ప్రభుత్వం మహిళలకు అందించిన ఆదాయం కిందనే చూడాలి. ఆ కుటుంబ బడ్జెట్ భారం తీర్చిందని కూడా చెప్పుకోవాలి.

ఆసరా పింఛన్లు నేరుగా నగదు రూపంలో పేద లబ్దిదారులకు ఆర్థిక భరోసా ఇస్తుంటే.. ఫ్రీ బస్సు పథకం చేతిలో చిల్లిగవ్వ లేకున్నా.. ప్రయాణానికి ఆటంకం లేకుండా ఉపాధి, ఉద్యోగాలకు వెళ్లేందుకు మహిళలకు ఎంతో ఉపయోగంగా ఉంది. దీనిపై మెరుగైన సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేయాలే తప్ప.. ఇదో వేస్ట్ పథకంగా విమర్శించే దోరణి మానుకోకపోతే.. పొలిటికల్ మైలేజేమో గానీ డ్యామేజీ కావడం ఖాయం. గతంలో ఆర్టీసీ ఆక్యూపెన్సీ 67శాతంగా ఉంటే ఇప్పుడు 89 శాతానికి పెరిగిందని మంత్రి చెప్పారు. ఇక్కడో విషయం చెప్పుకోవాలి. పనిలేకున్నా.. ఇంట్లో గొడవలు జరిగినా.. భర్తపై అలిగినా .. మహిళలు బస్సెక్కి వెళ్లిపోతున్నారనే చీప్ కామెంట్స్ కూడా కొందరు చేశారు. కేటీఆర్ కూడా ఏం తక్కువ తినలేదు. బస్సులెక్కి డిస్కో డ్యాన్సులు చేయండి.. అని మాట తూలాడు. ఆ తరువాత నాలుక కరుచుకున్నాడు. 2932 కొత్త బస్సులు కొనుగోలు చేశామని, 1024 ఎలక్ట్రిక్ బస్సులు విజయవంతంగా నడుస్తున్నాయన్న మంత్రి.. హైదరాబాద్ నగరంలో మరో 2200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కబోతున్నాయని ఖుషీ కబర్ చెప్పారు మహిళా లోకానికి.

# తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం. కడియం కావ్య కీలక వ్యాఖ్యలు..

సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు ఉచిత విద్యుత్, రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. యాసంగిలో 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రస్థానానికి చేరిందని ఆమె తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎంపీ అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సదుపాయం కల్పించడం ద్వారా ఇప్పటివరకు రూ.11 వేల కోట్ల మేర ప్రయాణ ఖర్చు ఆదా అయిందని తెలిపారు. గృహజ్యోతి ద్వారా 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 43 లక్షల మంది మహిళలకు ప్రయోజనం కలిగిందన్నారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.60 వేల కోట్ల రుణాలు అందించడంతో పాటు సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి రంగాల్లో కొత్త అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలతో పాటు ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని కావ్య వివరించారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా 3.38 కోట్ల మందికి పీడీఎస్ ద్వారా ప్రయోజనం అందుతోందన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు కలిపి 43 లక్షల మందికి పైగా పెన్షన్లు అందుతున్నాయని, కొత్తగా మరో 2.25 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తొలి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేపడుతూ ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల టవర్లు, వరంగల్‌లో టవర్ ఫ్లాట్ల నిర్మాణానికి చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బీసీ కులగణన పూర్తి చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఎంపీ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలుకు కూడా అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కనీస వేతనాల సవరణతో 1.11 కోట్ల మంది కార్మికులకు ప్రయోజనం కలిగిందని, గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు కల్పిస్తూ ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యారంగంలోనూ రాష్ట్ర స్థాయి పనితీరు మెరుగైందని, పెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 10 వేల ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేయడంతో పాటు తొలి వెయ్యి రోజుల్లో 72 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను పూర్తిచేశామని పేర్కొన్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హైకోర్టులో బిగ్ రిలీఫ్

హైదరాబాద్:సెప్టెంబర్ 1: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ బాధ్యతల నుంచి వెంటనే తప్పించి మరొకరిని నియమించాలంటూ సింగిల్ బెంచ్ ఇచ్చిన సంచలన తీర్పుపై హైకోర్టు డివిజన్ బెంచ్ స్టే విధించింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోతుకుంట గ్రామంలోని సర్వే నెంబర్ 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలో హైడ్రా గత నెల 17న కూల్చివేతలు చేపట్టింది. ఈ చర్యలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్ బెంచ్.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. న్యాయస్థానం ఆదేశాలను విచ్చలవిడిగా ధిక్కరించడంతో పాటు, పదేపదే ఉల్లంఘించే అధికారి రూల్ ఆఫ్ లాను ప్రమాదంలో నెట్టేసే ఆస్కారం ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అలాంటి వ్యక్తి ఆ పదవిలో కొనసాగరాదని స్పష్టం చేస్తూ.. రంగనాథ్‌ను కమిషనర్ పోస్టు నుంచి తొలగించి, ఆ స్థానంలో వేరొక అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కీలక ఆదేశాలు జారీ చేసింది.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
2 -09-2026

## జర్నలిస్టును పరామర్శించిన అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్



ఆర్మూర్ సెప్టెంబర్ 1 (ప్రజాగళం) ఆర్మూర్ పట్టణంలోని ఆంధ్రజ్యోతి విలేఖరి కలిగోట్ చిన్న ను అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పరామర్శించారు. మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కలిగోట్ చిన్న అనారోగ్యానికి గురి కావడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని నూరీ పోశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులు అని అన్నారు. జర్నలిస్టు కుటుంబానికి అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో అండగా నిలుస్తామని అన్నారు. అయ్యప్ప శ్రీనివాస్ వెంబడి ఫౌండేషన్ సభ్యులు ఒడ్డన్న, చిన్నారెడ్డి, లింగం ,నరేష్ ,వజ్ర ఒడ్డన్న, మామిడిపల్లి చిన్నారెడ్డి ఉన్నారు.

## కల్లెడ గ్రామ శివారులో తీర్ధ సంచారం ,ఆందోళనలో గ్రామస్తులు



ఆర్మూర్ సెప్టెంబర్ 01(ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా ఆలూరు మండలం కల్లెడ గ్రామ శివారులో గుత్ప లిఫ్ట్ కెనాల్ వద్ద చిరుత పులుల సంచారం గ్రామస్థులు భయాందోళనకు గురవుతున్నారు. అటవీ శాఖ సిబ్బంది పులులను పట్టుకుని అడవిలో విడిచి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఆందోళన గురవుతున్నారు. చిరుత పులులు తమపై ఎక్కడ దాడి చేస్తాయన్న భయాందోళనకు గురవుతున్నారు. ఫారెస్ట్ అధికారులు బోన్లను ఏర్పాటు చేసి చిరుత పులులను బంధించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఫుల్ మారథాన్ రన్ లో మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన సీపీ సాయి చైతన్య.




నిజామాబాద్ క్రైమ్ సెప్టెంబర్ 1 (ప్రజాగళం ) ఫుల్ మారథాన్ రన్ లో మోడల్స్ సాధించిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా వారికి మోడల్స్ ను అందజేశారు.

హైదరాబాద్‌లో ఆదివారం జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (చీవీణజ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుల్ మారథాన్‌లో రన్,నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేసి మెడల్స్ అందుకున్నారు. మహిపాల్ 5 గంటల 05 నిమిషాల 41 సెకన్లలో, సతీష్ 5 గంటల 55 నిమిషాల్లో మారథాన్‌ను పూర్తి చేసిన పోలీసు కానిస్టేబుల్ లను మెడల్స్ అందజేస్తూ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అభినందించారు. కానిస్టేబుల్ పిల్లి . మహిపాల్ ఇప్పటికే 10కి పైగా రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. రన్నింగ్‌పై ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తున్న మహిపాల్, అక్టోబర్‌లో ఢిల్లీలో నిర్వహించనున్న వేదాంత హాఫ్ మారథాన్‌లో కూడా పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు.వారి కృషి, పట్టుదల పోలీస్ శాఖలోని ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లాడుతూ హౌవిధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా పోలీస్ శాఖకు పేరు తెచ్చినందుకు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎమ్.టి.ఓ శేఖర్ బాబు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యలు గాలి వదిలి బీఆర్ఎస్ నేతల్ని టార్గెట్ గా పాంచ జన్య సంకల్ప సభ.

## కవితపై బీఆర్ఎస్ నేత ఫైర్.



నిజామాబాద్ సిటీ సెప్టెంబరు 1 (ప్రజా గళం) ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గాలి వదిలేసి బీఆర్ఎస్ నాయకులే టార్గెట్గా కవిత పాంచ జన్య సంకల్ప సభ సాగిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజారాం యాదవ్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కల్వకుంట్ల కవితపై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాంచజన్య సభలో కన్నీటికి కారణమైన వారిని వదిలేసి కేవలం బీఆర్ఎస్ పార్టీతో లబ్దిపొంది ఆ పార్టీ నేతలను విమర్శించడం ఆమెకు తగదన్నారు. ఆమెను జైలుకు పంపిన మోడీ, బండి సంజయ్, ఎంపీ ధర్మపురి అరవింద్, సీఎం రేవంత్ రెడ్డి లను ఒక్క మాట కూడా అనకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కేసు నుండి కడిగిన ముత్యం లాగా రావడానికి కృషి చేసిన వారిని తీట్టేందుకే ఈ సభ ఏర్పాటు చేసినట్లు ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల సంక్షేమాన్ని విస్మరించి వెయ్యి రోజులు గడిచిన అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెడుతుంటే, అధికార పార్టీ నేతలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులపై దుమ్మెత్తి పోయడం సమంజసం కాదన్నారు. ఆమెను జైలు నుంచి విడిపించేందుకు అహర్నిశలు చేసిన కేసీఆర్, హరీష్ రావు, సంతోష్ రావు, ప్రశాంత్ రెడ్డిల రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే విధంగా కల్వకుంట్ల కవిత సురభి నాటకాన్ని రక్తి కట్టించిందన్నారు. ఆమె మొసలి కన్నీరును తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. అప్పుడే చంద్రముఖిల, అప్పుడే సానుభూతి పొందేలా మాట్లాడడం చూస్తుంటే సురభి నాటకంలోని ఏకపాత్రాభినయం తలపించేలా నటించారన్నారు. కొత్త పార్టీ ఏర్పాటులో భాగంగా ఐదు హామీల గురించి చెప్పుకోవడం మంచి విష యమే గాని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు మానుకోవాలన్నారు. మాది బహుజన తెలంగాణ లక్ష్యమని మాట్లాడిన కవిత, నిజామాబాద్ లో బహుజన, బీసీల కోసం భవన నిర్మాణం హామీ ఇచ్చి, ఐదేండ్లు అధికారంలో ఎంపీగా ఉన్న భవన నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఈ విలేఖరుల సమావేశంలో మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,ధర్పల్లి మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం కుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సీపీఎస్ అంతం ఓపిఎస్ సొంతం.

## టీజీఇ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ఉద్యోగుల నిరసన.




నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 1 (ప్రజాగళం ) టీజీఇ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన, సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని, మంగళవారం మధ్యాహ్నం . ఐ డి ఓ సి కార్యాలయం ఆవరణలో సీపీఎస్ రద్దు చేయాలని రద్దు చేయాలని ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై నల్ల బ్యాడ్జీలు ధరించి, భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి టీజీఇ జేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఉద్యోగులు కాంట్రాక్ట్ఆ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, డి ఆర్ డి ఏ, సెర్ఫ్ ఐకేపీ ఉద్యోగులందరూ మాట్లాడుతూ, సీపీఎస్ అంతం అంశంపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం... జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడారు. 2004 సంవత్సరం తదుపరి చేరిన ఉద్యోగులందరికీ గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (జూూ)అంతమై పాత పెన్షన్ విధానం అమలయ్యేంతవరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదని డిమాండ్ చేస్తూ, పెండింగ్ సమస్యలపై టీజీఇ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన ఎల్బి స్టేడియం లో ఏర్పాటుచేసిన మహాధర్నా కార్యక్రమానికి ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. సీపీఎస్ అంతం – ఓ పి ఎస్ పంతం, పెండింగ్ సమస్యల పరిష్కారం కావాలని నినాదాలు చేశారు. ఈ సమావేశానికి టీజీఇ జేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, శ్రీకాంత్, ప్రవీణ్, జమీలుల్లా, ధర్మేందర్, పండరినాథ్, హనుమాన్లు, కృష్ణారెడ్డి, నేరెళ్ల శ్రీనివాస్ ,బీరేందర్ సింగ్, దండు స్వామి,టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, టిఎన్జీవో ఉపాధ్యక్షులు సంజీవయ్య, అతిక్ అహ్మద్, శివకుమార్, మాణిక్యం, పద్మ, సునీత, ఎ.విజయలక్ష్మి, గీతారెడ్డి, మంగారెడ్డి, +.విజయలక్ష్మి, శ్రీవేణి ,నిరంజన్ గౌడ్ ,విశాల్, గంగరాజు, ప్రకాష్, సునీల్ ,స్వామి, రవి ,ఎడ్విన్ వినయ్ రాజ్, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు జ్ఞానేశ్వర్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, ప్రవీణ్ రాజ్, సృజన్ కుమార్, కార్తీక్, సూర్య ప్రకాష్, మారుతి, శ్రీనివాస్, విశాల్, సాయి కుమార్ గౌడ్, నగేష్, అనురాధ మరియు అన్ని శాఖల ఉద్యోగులు మహిళా ఉద్యోగ సోదరీమణులు సీపీఎస్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సీపీఎస్ అంతం కొరకై భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ తో సత్వర పరిష్కారం : యశోద ఆసుపత్రి డాక్టర్ లోకేష్ కుమార్

ఆర్మూర్ సెప్టెంబర్ 1(ప్రజా గళం) హైదరాబాదులోని యశోద హాస్పిటల్ సోమాజిగూడ లోకోడి జాయింట్ రిప్లేస్మెంట్ చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ లోకేష్ కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యాధునిక ఆర్థోపెడిక్ కర్ణ రోబోటిక్ జాయింట్ రిప్లేస్మెంట్ సభ్యులను గ్రామీణ ప్రాంత ప్రజలకు మరింత చేరువ చేస్తుందన్నారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో కూడిన పేషెంట్ సరిపోయే ప్లానింగ్ సాధ్యపడుతుందన్నారు. జాయింట్ రిప్లేస్మెంట్ ఉన్న క్లినికల్ నైపుణ్యం జాగ్రత్తగా పరిశీలించడం సరైన విధానంలో ఎంపిక చేయడం అనేది వైద్య నిపుణులకి ఆధారపడి ఉంటుందన్నారు.

రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ లోకేష్ కుమార్ గుప్తా నిష్ణాతుడని ఆయన తెలిపారు. తన సేవలను హైదరాబాద్ ప్రాంతానికి పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తరించాలనేదే తన ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆర్మూర్ పట్టణ గ్రామీణ




ప్రాంత ప్రజలకు జాయింట్ రిప్లేస్మెంట్ అవసరమున్న రోగులకు కన్సల్టేషన్ అందిస్తారన్నారు. యశోద గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవను అందిస్తుందన్నారు. యశోద హాస్పిటల్ కు సంబంధించి సోమాజిగూడ సికింద్రాబాద్ మలక్పేట్ హైటెక్ సిటీలలో ?4, సామర్థ్యంతో ఆసుపత్రి నెలకొల్పమన్నారు. ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కు ధరలకే గ్రామీణ ప్రాంత ప్రజలకు అందిస్తుందన్నారు. ఆర్మూర్ పట్టణంలో లక్ష్మీనారాయణ ఫిజియోథెరపీ క్లినిక్ లో ప్రతి నెల మొదటి వారంలో అందుబాటులో ఉంటామన్నారు.

ప్రతి అక్షరం... ప్రజల పక్షం...
ప్రజాగళం
తెలుగు దినపత్రిక
బుధవారం
2 -09-2026

# కవిత పార్టీలోకి మధ్యలో వచ్చారు.. మధ్యలో వెళ్లారు.



## నేను,నా తండ్రి టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులం.

## తండ్రి, బిడ్డను కలిపేశీదుకు తాను ఎంతోగానో ప్రయత్నించా.

## కవిత వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటరిచ్చిన మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి.

నిజామాబాద్ సెప్టెంబర్ 1 ( ప్రజా గళం ప్రతినిధి) కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పార్టీలోకి మధ్యలో వచ్చారని, మధ్యలోనే వెళ్లారని మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నేను నా తండ్రి పార్టీ వ్యవస్థాక సభ్యులుగా కొనసాగుతున్నమని ఈ విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని ప్రశాంత్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు టీఆర్ఎస్ వ్యవస్థాపక అధినేత్రి కల్వకుంట్ల కవిత పాంచజన్య సంకల్ప సభలో చేసిన వ్యాఖ్యలకు వేముల ప్రశాంత్ రెడ్డి ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. మంగళవారం భీంగల్ మండలంలోని లింబాద్రిగుట్ట సమీపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కవిత ను కేసీఆర్ ను కలపడానికి ప్రయత్నం చేసిన తప్ప తండ్రి బిడ్డను విడగొట్టడం అనే మాట అవాస్తవమన్నారు. పార్టీ లైను దాటిన తర్వాత కేసీఆర్ కవిత ను పార్టీ నుండి బయటకు పంపించడం జరిగిందన్నారు. నేను, నా తండ్రి వేముల సురేందర్ రెడ్డి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులమని 2001 తెలంగాణ ఆవిర్భావానికన్న ముందే టీఆర్ఎస్ పార్టీలో ఉన్నామన్నారు. టీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి అంటేనే టీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కవిత మధ్యలో వచ్చింద్రు మధ్యలో పోయింద్రు కాంగ్రెస్ పార్టీతో నేను మంతనాలు చేశానని అంటున్న కవిత... ఇప్పుడు కష్ట కాలంలో కేసీఆర్ వెంట ఉన్నది నేనా కవిత నా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో, అసెంబ్లీ బయట, జిల్లాలో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది నేనా కవితనా లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో ఉన్న నేను కాంగ్రెస్ లో ఎవరితో మంతనాలు చేయలేదు కవిత నే కాంగ్రెస్తో మంతనాలు చేయలేదని చెప్పగలరా? అని ఆయన ప్రశ్నించారు. కవిత రహస్యంగా కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేయలేదని ప్రజల ముందు చెప్పగలరా? కల్వకుంట్ల కవిత నిరాధారణమైన ఆరోపణలు ఎవరి లాభం కోసం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. స్వలాభం కొరకు వ్యక్తిగత ప్రతిష్టలు దెబ్బ తీసే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదని, నాపై నిరాధారమైన ఆరోపణలు చేసే నైతిక హక్కుకవితకు లేదన్నారు. మొదటినుంచి టీఆర్ఎస్ పార్టీకి వ్యవస్థాపక సభ్యులుగా ఉన్నా హరీష్ రావు,జగదీశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, నాలాంటి వాళ్లను కవిత టార్గెట్ చేయడం వెనుక బలమైన రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. కేసీఆర్ కు సన్నిహితంగా ఉన్న వారిని కవిత టార్గెట్ చేస్తుందని, ప్రత్యక్షంగా మా నాయకత్వాన్ని బలహీనపరిచి పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తుందని వేముల ప్రశాంత్ రెడ్డి ఆక్షేపించారు. కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడం రాజకీయంగా సానుభూతి పొందందుకేనని అర్ధం అవుతుందన్నారు.అది ఆమె విజ్ఞతకు వదిలేస్తున్నామని. కవిత చేసే అసత్య ఆరోపణల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు గురవుతున్నారో బిడ్డగా ఆమె ఆలోచించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ పైన కేటీఆర్, హరీష్ రావు పైన విమర్శలు చేయగా లేనిది మాపై చేయడం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించలేదన్నారు. కానీ ఆమె చేసిన వ్యాఖ్యల వల్ల తనను బాధకు గురి చేసిందన్నారు. సొంత లాభం కొరకు కవిత మాట్లాడటం పెద్ద బాధగా అనిపించలేదని, కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో నా పాత్ర ఏందో కేసీఆర్ కు బాగా తెలుసని, కవిత పై మొన్నటి వరకు కేసిఆర్ బిడ్డగా గౌరవం ఉండేది నిన్నటి మాటలతో ఆ గౌరవాన్ని కవిత పోగొట్టుకుందని వేముల ప్రశాంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.




# సమాజం గర్వించేలా పిల్లల్ని తీర్చిదిద్దుతాం.

## –'అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్' ప్రారంభోత్సవలో వైద్యుల వెల్లడి.

నిజామాబాద్ సిటీ , సెప్టెంబర్ 1( ప్రజా గళం ) సమాజం గర్వించేలా చిన్నారులను తీర్చిదిద్దేందుకే అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్' ను ప్రారంభించామని వైద్యులు వెల్లడించారు. చిన్నారుల మానసిక స్థితిని ప్రారంభ దశలోనే గుర్తించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఈ సెంటర్ ఎంతగానో దోహదపడుతుందని డాక్టర్ రాహుల్ గుల్వే. డాక్టర్ కిరణ్ కుమార్ గుల్వే, డాక్టర్ సచిన్ కుమార్ గుల్వే,లు స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని డీఎస్ చౌరస్తాలో గల రిలయన్స్ బజార్ మూడవ ఫ్లోర్లో అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్'ని రూరల్ ఎస్ ఐ షరీఫ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అశోక రెహాబ్ గ్రూప్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో 22వ బ్రాంచ్ ని ప్రారంభించుకోవడం శుభ పరిణామం అన్నారు. చిన్నారుల ఎదుగుదలకు ఈ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వాసులు దీన్ని సద్వినియోపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులకు అభినందనలు తెలిపారు.పిల్లల ప్రత్యేక ఎదుగుదల, థెరపీ రంగంలో హైదరాబాద్లోనే అత్యంత ఆదరణ పొందిన 'అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్' తమ సేవలను నిజామాబాద్ నగరానికి విస్తరిస్తోందన్నారు . "ప్రతి బిడ్డకూ ఉత్తమమైన ఆరంభం లభించాలి" అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక కేంద్రం విజయవంతంగా నడవాలని ఆకాంక్షించారు.అశోక చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ వైద్యులు మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని,పిల్లల్లో ఉండే ఫాఫ్ 1 రకాల ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించి, వారిని సమాజంలో స్వతంత్రులుగా మార్చడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా ఈ కేంద్రంలో లభించే ప్రత్యేక సేవలను వివరించారు.ఎర్లీ ఇంటర్వెన్షన్: పిల్లల సమస్యలను చిన్న వయసులోనే గుర్తించి పరిష్కరించడం జరుగుతుందన్నారు.అడ్వాన్స్ డ్ థెరపీలు: స్పీచ్ థెరపీ, బిహేవియరల్ థెరపీ ప్రత్యేక శిక్షణ.ఇస్తామన్నారు.ఎక్స్పర్ట్ ప్రొఫెషనల్స్: అనుభవజ్ఞులైన క్లినికల్ సైకాలజిస్టు, స్పీచ్ పాథాలజిస్ట పర్యవేక్షణ.చేస్తారన్నారు. చైల్డ్ సెంట్రిక్ కేర్: ప్రతి బిడ్డ అవసరానికి తగ్గట్టుగా ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. నిజామాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలు ఈ సువర్ణావకాశాన్ని ఉపయోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో అశోక రెహాబ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు డాక్టర్ నవితా రాహుల్ గుల్వే, డాక్టర్ శ్వేతా కిరణ్ కుమార్ గుల్వే, జైశీల సచిన్ గుల్వే, మేనేజ్మెంట్ ప్రీతి, సుష్మ రంజిత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న స్నేహ సొసైటీ.

## అంధుల ప్రత్యేక నూతన పాఠశాల భవనాన్ని ప్రారంభించిన రూరల్ ఎమ్మెల్యే.






నిజామాబాద్ సిటీ సెప్టెంబర్ 1 (ప్రజాగళం ) దివ్యాంగులకు ఉజ్వల భవిష్యత్తును అందిస్తున్న స్నేహ సొసైటీ సేవలు అభినందనీయమని రూరల్ శాసనసభ్యులు రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామనగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంధు ల ప్రత్యేక పాఠశాల భవనాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మంగళవారం ప్రారంభించారు.. అనంతరం అంధుల ఆరాధ్య దైవం లూయిా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.. ఈ సందర్భంగా పాఠశాల భవనం కలియతిరిగారు.. భవనంలోని వంటగది , అంధ విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.. అదేవిధంగా అంధ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో శిక్షకులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మామూలు విద్యార్థులకు విద్యా బోధించడం అనేది అతి కష్టమైన విషయమన్నారు. అలాంటిది 1999 నుండి అంధ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు.. స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య విశేష కృషితో విద్యార్థులు ఓపెన్ స్కూల్లో పదవ???? తరగతి వరకు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. అయితే మామూలు విద్యార్థులతో సమానంగా ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విధంగా సహకరించాలని కోరడం వారి దివ్యాంగ విద్యార్థుల పట్ల వారికున్న శ్రద్ధ ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. తన వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, ఆయా అధికారులతో పాటు తన వంతు కృషి చేస్తానని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి హామీ ఇచ్చారు.. అలాగే ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు,మోడల్ స్కూల్స్ ఇలా చాలా రకాలుగా పాఠశాలలను ఓపెన్ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా జిల్లా సంక్షేమ అధికారిణి సౌందర్య మాట్లాడుతూ, స్నేహ సొసైటీ విద్యార్థులు వారికి అందిస్తున్న శిక్షణ ద్వారా వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం గుర్తింపు తెచ్చారన్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని మరింత మంది దివ్యంగ, అంధ విద్యార్థులు ఉన్నతి కోసము జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక భాగమైన మలేరియా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాంపల్లి రజిని తోటి విద్యార్థుల కోసం 50 వేల విరాళం ఇచ్చే స్థాయికి ఎదిగిందశీటే ఎంత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.. అనంతరం ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, దారం గంగాధర్ , డాక్టర్ సవిత రాణి, సెర్ల దయానంద్, తాటి సుధాకర్ పలువురిని శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్ , నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, మూత జనార్దన్,క్యాతం హనుమండ్లు, గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్, కనకయ్యలు పాల్గొన్నారు. అంధు విద్యార్థుల అంధవిద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్కు ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల ఆహ్వానం అందజేత ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన బైపాస్ రోడ్డు లోని పైడి కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ ను ఇస్కాన్ కంటేశ్వర్ కేంద్ర అధ్యక్షులు రామానంద రాయి గౌరదాస్ ఆహ్వానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఈరోజు ఉదయం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు ఈ భూమిపై అవతరించిన అతి పవిత్రమైన రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఇస్కాన్ కంతేశ్వర కేంద్రం వారు నిర్వహిస్తున్న జన్మాష్టమి ఉత్సవాలలో నిజామాబాద్ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని భక్తి ఆనందోత్సాహాల మధ్య శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలను అట్టహాసంగా జరుపుకోవాలని కోరారు. శ్రీకృష్ణుడు చూపించిన మార్గాన్ని మనందరం అనుసరించాలని వారు సూచించారు, ఆహ్వానాన్ని అందించిన వారిలో మాదాసు స్వామి యాదవ్, రాజ్ కుమార్ ప్రభు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com